పైసా వసూల్..!

ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో డబ్బుల డిమాండ్

- పేదల అవసరాన్ని క్యాష్‌చేసుకునే పనిలో నిమగ్నం
- లంచం ఆరోపణలతో అల్లాపూర్ ఆర్పీపై చర్యలు



కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇంటికోసం పేదలు వేయికళ్లతో ఎదురు చూస్తున్నారు. పొట్టకూటి కోసం రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఎక్కువ మంది నగరానికి వచ్చి చిన్న పాటి గదుల్లో అద్దెకు ఉంటూ జీవనం సాగిస్తున్నారు. స్థలం ఉన్న వారికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఆర్థిక సహాయం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీతో పేదలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో పేదల నుంచి డబ్బులు తీసుకుంటున్నారన్న విమర్శలూ సర్వత్రా వినిపిస్తుండటంతో అధికారులు నిఘా పెంచారు.

డబ్బులిస్తేనే మీ ఇల్లు సర్వే చేస్తాం

కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో సుమారు 90వేలకు పైగా గత ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించిన ప్రజాపాలనలో దరఖాస్తులు పెట్టుకున్నారు. ఉద్యోగ, చిరువ్యాపారాల నిమిత్తం దరఖాస్తు పెట్టుకున్న వారు అదే ఇంట్లో నివాసం ఉండకపోవడం, సర్వేకు వచ్చిన సమయంలో కాస్త సమయం పడుతుందని చెప్పడం, మేము ఉద్యోగానికి వచ్చాం, రేపు వస్తారా ? మేము సరుకు తెచ్చుకునేందుకు సిటీకి వచ్చాం అప్పటి వరకు మీరు ఉంటారా ? మేము దరఖాస్తు చేసుకున్నపుడు అక్కడే ఉన్నాం.. కానీ ఇటీవల మరో బస్తీకి మారాం అంటూ వస్తున్న విజ్ఞప్తులతో సర్వే చేయడానికి వచ్చిన వ్యక్తులు క్యాష్ చేసుకునేపనిలో నిమగ్నమయ్యారు. ఇల్లు వస్తదో రాదో దేవుడెరుగు.. మాకయితే పైసలు వస్తున్నాయన్న కోణంలో సర్వేకు వెళ్తున్న వారు రూ.500-1000 వరకు డిమాండ్ చేస్తున్నారట. దీంతో దరఖాస్తులు పెట్టుకున్న వారి ఇళ్లకు సర్వే మాత్రమే జరుగుతోంది. ఆ తర్వాత మరోసారి క్రాస్ చెకింగ్ కూడా ఉంటుంది. కానీ సొంత ఇల్లు వస్తుందన్న ఆశతో సర్వేకు వచ్చిన ఉద్యోగులు, సిబ్బంది అడిగినంత ఇచ్చుకుంటున్నారట. కానీ బస్తీల్లో ఏ రోజుకారోజు పని చేసుకుంటేనే కడుపు నిండే పరిస్థితి. అందర్నీ డబ్బులు డిమాండ్ చేస్తుండటంతో అల్లాపూర్ డివిజన్‌లో స్థానికులు కార్పొరేటర్ సబీహాబేగం దృష్టికి తేవడం, రెండు రోజుల క్రితం అల్లాపూర్ డివిజన్‌లో పర్యటనకు వచ్చిన మేయర్ గద్వాల విజయలక్ష్మి ఇందిరమ్మ ఇండ్ల సర్వే సిబ్బంది పైసలు వసూళ్లు చేస్తున్నారని స్థానికులు ఆమె దృష్టికి తేవడం అక్కడున్న వారిని ఆశ్చర్యానికి గురిచేసింది. మూసాపేట్ సర్కిల్‌లో అల్లాపూర్, కూకట్‌పల్లి సర్కిల్‌లో ఓల్డ్‌బోయిన్‌పల్లిలో ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. లబ్ధిదారులు ఎలా ఉన్నా ముందు గా సర్వే చేయడంలోనే చేతివాటం ప్రదర్శిస్తుండటంతో పేదలు కార్పొరేటర్, మేయర్‌కూ ఫిర్యాదు చేయడానికి వెనకాడటం లేదు.

అల్లాపూర్ ఆర్పీపై సస్పెన్షన్ వేటు

మూసాపేట్ సర్కిల్ పరిధిలోని అల్లాపూర్ డివిజన్‌లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కోసం పైసలు అడుగుతున్నారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆర్పీ అనితపై గురువారం డిప్యూటీ కమిషనర్ బి.వంశీకృష్ణ చర్యలు చేపట్టారు. జడ్సీ అపూర్వ్ చౌహాన్ ఆదేశాల మేరకు డీసీ ఆమెపై సస్పెన్షన్ వేటు వేశారు. ఇంకా ఎవరెవరు భాగస్వాములయ్యారన్న దానిపై లోతైన విచారణ జరుపుతున్నామన్నారు. దీని వెనక ఉన్న సూత్రధారులు ఎవరనే కోణంలో డీసీ దృష్టిసారిస్తున్నారట. అర్హులా కాదా తెలుసుకొని ఫొటో ఆన్‌లైన్‌లో సబ్మిట్ చేయాలి. ఇందులో ఏ ఒక్కరూ పైసా ఇచ్చినా, తీసుకున్నా ఇద్దరూ నేరం చేసిన వారేనని చెబుతున్నారు.

ప్రజాపాలన దరఖాస్తులు ఏమయ్యాయ్..

సొంత జాగా ఉన్న వారికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం, అందుకోసం సర్వే కూడా జరుగుతుండటంతో ఆశలు చిగురిస్తున్నాయి. కానీ ప్రజాపాలనలో మేము దరఖాస్తు పెట్టుకున్నా మా ఇళ్లకు జీహెచ్‌ఎంసీ ఉద్యోగులు, సిబ్బంది సర్వేకు రావడం లేదని కూకట్‌పల్లి సర్కిల్ రామకృష్ణానగర్ బస్తీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా పక్కింటికి వచ్చినప్పుడు మా ఇళ్లకు ఎప్పుడు వస్తారని అడిగితే మీ పేర్లు ఆన్‌లైన్‌లో లేవు అని చెప్పడంతో ఆ బస్తీ వాసులు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆరు గ్యారెంటీలకు టిక్కులు పెట్టామని, మాకు ఇచ్చిన రసీదులు కూడా ఉన్నాయి. మా పేర్లను ఆన్‌లైన్‌లో పొందుపరిచి ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. డాటా ఎంట్రీ సమయంలో ఏమైనా పొరపాట్లు జరిగినా ఇప్పుడు ఇందిరమ్మ సర్వేకు రాకపోతే నష్టపోయేది ప్రజలు. దీనికి బాధ్యత ఎవరు వహిస్తారనేది తెలియాల్సి ఉంది. దరఖాస్తు పెట్టుకొని అర్హులైన వారికి ఉన్న సందేహాలను నివృతి చేయడం, వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత జీహెచ్‌ఎంసీ అధికారులపైనే ఉందని చెప్పవచ్చు.



ప్రజాపాలన దరఖాస్తుల రసీదులతో నిరసన తెలుపుతున్న కూకట్‌పల్లి సర్కిల్ రామకృష్ణనగర్ వాసులు

ఇంటింటికీ వెళ్లి సర్వే చేయాల్సిందే..



ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇంటికోసం దరఖాస్తు పెట్టుకున్న ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి సర్వే చేయాల్సిందే. ఫొటోతో పాటు వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశాం. అర్హుల జాబితాను సేకరించడం కోసం ఎవరికి కూడా నయా పైసా ఇవ్వాల్సిన అవసరం లేదు.

\- బండి గంగాధర్, డిప్యూటీ కమిషనర్, కూకట్‌పల్లి సర్కిల్

డబ్బులు అడిగితే చర్యలు తీసుకుంటాం



ఇందిరమ్మ ఇండ్ల కోసం సర్వే చేసేవారికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. ఇప్పటికే అల్లాపూర్‌లో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆర్పీపై సస్పెన్షన్ వేటు వేశాం. డబ్బులు డిమాండ్ చేస్తే డైరెక్ట్‌గా మాకు ఫిర్యాదు చేయండి. తక్షణమే చర్యలు తీసుకుంటాం.

\- భారతి వంశీకృష్ణ, డిప్యూటీ కమిషనర్, మూసాపేట్ సర్కిల్



మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను భూనీలా వేంకటేశ్వర స్వామి ఆలయ కార్యక్రమాలకు ఆహ్వానిస్తున్న పులిగొల్ల శ్రీనివాస్

స్వామివార్ల కల్యాణ ఘట్టానికి రండి

అల్లాపూర్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): వైకుంఠ ఏకాదశి సందర్భంగా అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానందనగర్‌లోని శ్రీ భూనీలా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు పులిగొల్ల శ్రీనివాస్ తెలిపారు. నేడు భక్తులకు ఉత్తరద్వార దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు, వచ్చే సోమవారం గోదాదేవి,రంగనాథ స్వామివార్ల కల్యాణ ఘట్టానికి కూడా సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను గురువారం ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు విజయ్ కుమార్ పాల్గొన్నారు.



వివేకానంద నగర్‌లోని దుర్గమ్మ, నాగదేవత ఆలయం నుంచి శ్రీ గోదా రంగానాథ స్వామివార్ల కల్యాణానికి సారెను ఊరేగింపుగా తీసుకెళుతున్న ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు

నాగదేవత అమ్మవార్లకు సారె

అల్లాపూర్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): శ్రీ వివేకానందనగర్‌లోని శ్రీ దుర్గమ్మ, పోచమ్మ సమేత నాగదేవతా ఆలయం తరఫున శ్రీ గోదా రంగానాథ స్వామివార్ల కల్యాణానికి సారెను తీసుకెళ్లారు. మేళతాళాలు, సన్నాయిడోలు, మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకెళుతున్న సారె కార్యక్రమం చూపరులను తన్మయత్వానికి గురిచేసిందని భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ నేత, శ్రీ భూనీలా సమేత వేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పులిగొల్ల శ్రీనివాస్ యాదవ్‌తో పాటు గణేశుల నాగేశ్వర రావు, వి.వెంకన్న, భక్తులు పాల్గొని అమ్మవార్లకు సారెను సమర్పించారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.13, వంకాయ రూ.23, బెండకాయ రూ.50, పచ్చిమిర్చి రూ.40, బజ్జిమిర్చి రూ.30, కాకరకాయ రూ.45, బీరకాయ రూ.50, క్యాబేజీ రూ.13, బీన్స్ రూ.45, క్యారెట్ రూ.33, గోబిపువ్వు రూ.25, దొండకాయ రూ.48, చిక్కుడు కాయ రూ.50, గోరు చిక్కుడు రూ.35, బీట్‌రూట్ రూ.35, క్యాప్సికం రూ.37, ఆలుగడ్డ రూ.26, కీర రూ.35, దోసకాయ రూ.21, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.23, కంద రూ.60, ఉల్లిపొరక రూ.37, ఉల్లిగడ్డ రూ.44, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.37, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.35, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.10-12, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.200, అల్లం రూ.100, వెల్లుల్లి రూ.360, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.45, కరివేపాకు రూ.100, పర్వల్ రూ.55, పల్లికాయ రూ.60, లోబా రూ.25, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

పని ఒత్తిడితో బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ ఆత్మహత్య

- బాచుపల్లిలో ఘటన



మృతురాలు సత్య లావణ్య

నిజాంపేట్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): పని ఒత్తిడి తట్టుకోలేక ఓ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ ఆత్మహత్య చేసుకుంది. తాను ఉండే అపార్ట్‌మెంట్ పైనుంచే దూకి ప్రాణాలు తీసుకుంది. హైదరాబాద్‌లోని బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం మధ్యాహ్నం ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. బాచుపల్లి హరితవనం కాలనీలో కోటి సత్యలావణ్య (32), భర్త వీరమోహన్ నివాసముంటున్నారు. వీరిద్దరిది రెండో వివాహమే.. సంతానం లేదు. సత్య లావణ్య బాచుపల్లి రాజీవ్‌గాంధీనగర్‌లోని బ్యాంకు ఆఫ్ ఇండియాలో అసిస్టెంట్ బ్యాంకు మేనేజర్‌గా ఉద్యోగం చేస్తోంది. అయితే కొంతకాలంగా బ్యాంకులో పని ఒత్తిడి పెరగడం.. ఇటు ఇంట్లో పనిచేసుకోవడం, పిల్లలు లేకపోవడంతో మనోవేదనకు గురైంది. ఈ నేపథ్యంలోనే జీవితంపై విరక్తి చెంది అపార్ట్‌మెంట్ పైనుంచి కిందకు దూకింది. దీంతో తలకు బలమైన గాయాలు కావడంతో ప్రాణాలు కోల్పోయింది. మృతురాలి మేనమామ ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : టీజీఎస్‌పీడీసీఎల్ బాలాజీనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు కోసం శుక్రవారం పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ భీమాలింగప్ప తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆంజనేయనగర్, జనతానగర్, జ్యోతి మిల్క్, కేరీ ఉడ్ స్కూల్, జీహెచ్‌ఎంసీ ఆఫీస్, అయ్యప్ప స్వామి ఆలయం, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కైత్లాపూర్ ఫ్లై ఓవర్, సర్దార్‌నగర్, రాజీవ్‌గాంధీనగర్ ప్రాంతాల్లో కరెంట్ ఉండదని పేర్కొన్నారు.

నేడు, రేపు ఉచిత వైద్య శిబిరం

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): జనవరి 10, 11వ తేదీల్లో ముత్తూట్ జార్జ్ ఫౌండేషన్, వసంత నగర్ లైబ్రరీలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీ బెల్ సంస్థ ఏపీ, టీజీ సేల్స్ ఇన్‌చార్జ్ శ్రీనివాస్ తెలిపారు. కిడ్నీ, గుండె, లివర్, షుగర్, బీపీలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి రిపోర్టులు ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు మొబైల్ నంబర్ 7729869207ను సంప్రదించాలని కోరారు.



దుండిగల్‌లో ఆర్టీసీ బస్టాండ్ వద్ద తాళాలు వేసి ఉన్న మరుగు దొడ్డి

దుండిగల్‌లో మరుగు దొడ్లకు తాళాలు

దుండిగల్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన మరుగు దొడ్లకు ప్రజలు వాడుకునే అవకాశం లేకుండా నిత్యం తాళాలు ఉంటున్నట్లు ప్రయాణికులు చెబుతున్నారు. గ్రామ ప్రధాన బస్టాండ్ వద్ద మూడు టాయిలెట్స్ పురుషులు, వికలాంగులు, మహిళలకోసం నిర్మించారు. నిత్యం వాటికి తాళం వేసి ఉండడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయమై మున్సిపల్ అధికారులు ఓ నిర్వాహకుడిని ఏర్పాటుచేయాలని కోరుతున్నారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించాలి.. ప్రమాదాలు నివారించాలి

అదనపు డీసీపీ వీరన్న



కూకట్‌పల్లి బస్‌డిపోలో నిర్వహించిన భద్రతావారోత్సవాల్లో పాల్గొన్న అదనపు డీసీపీ వీరన్న, ట్రాఫిక్ సీఐ ముత్తుయాదవ్, ఆర్ఎం. కవిత రూపాల

బాలానగర్, జనవరి, 9 (ఆంధ్రజ్యోతి) : కారుడ్రైవర్లు, బస్‌డ్రైవర్లు ఎవరైనా సరే ట్రాఫిక్ నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని అప్పుడే ప్రమాదాల నివారణ సాధ్యమని అదనపు డీసీపీ వీరన్న అన్నారు. గురువారం కూకట్‌పల్లి బస్‌డిపోలో రోడ్డు భద్రతా వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డ్రైవర్లు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. అతివేగం ఎంతో ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలబారిన పడితే వారి జీవితాలు నరకప్రాయంగా మారుతాయని అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే ఏకాగ్రతతో డ్రైవింగ్‌చేసి కుటుంబాలను కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ హరి, సీఐ శ్రీలత, ఎమ్ఎఫ్ రాజేశ్వరి, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

కాళ్లు చేతులు కట్టేసి, నోట్లో గుడ్డలు కుక్కి

జీడిమెట్లలో యువకుడి దారుణ హత్య

- ఉరేసి చంపిన హంతకులు
- వివాహేతర సంబంధమే కారణమని భావిస్తున్న పోలీసులు
- ఆ కోణంలో దర్యాప్తు



హత్యకు గురైన శివకుమార్‌రెడ్డి

జీడిమెట్ల, జనవరి9 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడ ప్రాంతంలోని అయోధ్యనగర్ లో ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. గుర్తుతెలియని హంతకులు ఆ యువకుడి కాళ్లు, చేతులు కట్టివేసి, నోట్లో గుడ్డలు కుక్కి, తాడుతో ఉరేసి హత్యచేశాడు. ఆ తర్వాత ఇంటితలుపులు దగ్గరగా వేసి లోపల గడియ పెట్టి దుండగులు పారిపోయారు. ఎంతకీ బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన స్థానికులు ఇంటి తలుపులు పగలగొట్టి చూడగా యువకుడు మృతి చెంది ఉన్నాడు. పాతకక్షలు, లేదా వివాహేతర సంబంధం నేపథ్యంలో యువకుడిని హత్యచేసి ఉంటారని జీడిమెట్ల పోలీసులు భావిస్తూ ఆ కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల వివరాల ప్రకారం... కడప జిల్లా, తొండూరు మండలం, గోటూరు గ్రామానికి చెందిన లింగాల మనోహర్‌రెడ్డి కుమారుడు లింగాల శివకుమార్‌రెడ్డి (26) గత నాలునెలల క్రితం నగరానికి వచ్చి జీడిమెట్ల ప్రాంతంలోని అయోధ్యనగర్‌లో అద్దెఇంట్లో నివాసముంటున్నాడు. ఓలాలో బైక్ రైడర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. 8వతేదీ రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అతడిని ఒక పథకం ప్రకారం కాళ్లు చేతులు కట్టేసి, నోట్లో గుడ్డలు కుక్కి ఉరేసి హత్యచేసి పారిపోయారు. స్థానికుల ఫిర్యాదు మేరకు పోలీసులు గురువారం సంఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ సేకరించారు. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని హత్యకు గల కారణాల కోసం దర్యాప్తు చేస్తున్నారు.



డ్రైవర్లకు కరపత్రంతో అవగాహన కల్పిస్తున్న మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు

రహదారి భద్రత నియమాలు పాటించాలి

పేట్‌బషీరాబాద్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : రహదారి భద్రతా నియమాలను తప్పక డ్రైవర్లు పాటించాలని మేడ్చల్ డీటీఓ రఘునందన్‌గౌడ్ అన్నారు. గురువారం జాతీయ రహదారి భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని కొంపల్లి జాతీయ రహదారి కండ్లకొయ ఓఆర్ఆర్ వద్ద మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు సాగుల శ్రీనివాస్, శిల్ప, సహాయ వాహన తనిఖీ అధికారి త్రివేణిబాయి వాహనాల తనిఖీలు నిర్వహించి, డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భారీ, చిన్న తరహా వాహనాలను ఆపి రిఫ్లెక్టివ్ టేపులు లేని వాహనాలకు అధికారులు టేప్‌లను అతికించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించరాదని, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, అత్యవసర వాహనాలకు దారి ఇవ్వాలని, వేగ పరిమితికి మించకుండా వాహనాలు నడపాలని సూచించారు.



ఈఈ సురేష్ బాబుకు ఫిర్యాదు చేస్తూ, వినతిపత్రం అందజేస్తున్న ఆంజనేయులు

డ్రైనేజీ నీటితో చెరువు కలుషితం

దుండిగల్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట గ్రామ కత్వ చెరువులో డ్రైనేజీ నీరు కలిసి చేపలు మృతి చెందుతున్నాయని, దీనివల్ల చెరువుపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారులకు అన్యాయం జరుగుతుందని ముదిరాజ్ సంఘం నాయకుడు ఎంబరి ఆంజనేయులు తెలిపారు. ఈ విషయమై పరిశీలించి డ్రైనేజీ పైప్‌లైన్లను నిలిపి వేయించాలని ఇరిగేషన్ ఈఈ సురేష్‌కు ఆయన గురువారం వినతిపత్రాన్ని అందజేశారు.

సహకార బ్యాంక్‌ను ఏర్పాటు చేయాలి

దుండిగల్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్‌లో నూతన పీఏసీఎస్ సహకార బ్యాంక్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ దుండిగల్ గ్రామస్తులు గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టర్, డీసీఓలను కలిసి వినతి పత్రం అందజేశారు. దుండిగల్ గ్రామంలో రైతులు అధికంగా ఉన్నారు కాబట్టి ఇక్కడ నూతనంగా సహకార బ్యాంక్‌ను ఏర్పాటు చేస్తే రైతులకు సౌకర్యంగా ఉంటుందని, ఈ విషయమై తగిన నిర్ణయం తీసుకోవాలని అధికారులను కోరారు. వినతి పత్రం అందించిన వారిలో గ్రామ ముఖ్య నాయకులు మాజీ ఎంపీపీ వెంకటేశం, కౌన్సిలర్లు గోపాల్‌రెడ్డి, కృష్ణ యాదవ్, స్థానికులు శ్రీనివాస్, ఆనంద్, రవీందర్ యాదవ్, కృష్ణ, అశోక్, మహేష్, ప్రేమ్ పటేల్, శ్రీనివాస్‌గౌడ్, పాండుగౌడ్, కొంత మంది రైతులు ఉన్నారు.



జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దుండిగల్ గ్రామస్తులు

అల్లాపూర్‌లో ఘనంగా ఉర్సు

అల్లాపూర్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్‌లోని కేజీఎన్ నగర్‌లో ఖాజా గరీబ్ నవాజ్ రహమతుల్లా అలై 813వ ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. స్థానిక నేత యూత్ వైస్ ప్రెసిడెంట్ నజీర్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి జరిగిన ఈ ఉత్సవాలకు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు, మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, ఖలీల్, కరీం, గౌస్, జమీర్, మోహియుద్దీన్, సుంకన్న, వాజిద్, పాషా, విఠల్ రెడ్డి, శివ, నయీం పాల్గొన్నారు.

మల్లంపేట నుంచి 100 ఫీట్ రోడ్డును వేయండి

హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు

దుండిగల్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : మల్లంపేట నుంచి బాచుపల్లి వరకు 100 ఫీట్ రోడ్డును చేపట్టాలని మల్లంపేట వాసి హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట నుంచి పాత విలేజ్ మ్యాప్ ప్రకారం.. బాచుపల్లి ప్రధాన రోడ్డు వరకు మాస్టర్ ప్లాన్ ప్రకారం ఉన్న రోడ్డును పునరుద్ధరించి, మల్లంపేట్‌లో పెరుగుతున్న ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయించాలని హైడ్రా కమిషనర్‌కు గురువారం ఎంబరి ఆంజనేయులు వినతిపత్రం అందించారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం ఉన్న 100 ఫీట్ల రోడ్డులో సర్వేనెంబరు 83, 54,56,41,170/4,170, అదేవిధంగా బాచుపల్లి రెవెన్యూ ప్రకారం సర్వేనెంబరు 170,170/1, 39,40,38, 37,36 ఈనెంబర్ల ప్రకారం పురాతన 100 ఫీట్ల రోడ్డులో ప్రణీత్ అంటిల్లా వారు అడ్డు గోడ కట్టారు. దీనివల్ల రోడ్డు నిర్మించే అవకాశం లేకుండా పోయింది. దీనిపై సమగ్ర విచారణ జరిపించి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ 100 ఫీట్ల రోడ్డు నిర్మిస్తే పెరిగిన జనాభాకు అనుగుణంగా ట్రాఫిక్ నియంతరణ అవుతుందని, ఇప్పటికే దీనిపై హెచ్ఎండీఏ అధికారులు చర్యలు తీసుకోవాలని నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్‌కు గత మాసం క్రితం లేఖ కూడా పంపారు. అయినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని, కనీసం మీరైనా దీనిపై చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్‌ను ఆంజనేయులు కోరారు.



ఎన్‌సీఎల్‌లోని ముస్తాబైన వేంకటేశ్వరస్వామి ఆలయం

నేడు ఉత్తర ద్వార దర్శనం

పేట్‌బషీరాబాద్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల డివిజన్‌లోని గోదావరి హోమ్స్, నార్త్ ఎన్‌సీఎల్, రుక్మిణీ ఎస్టేట్ దేవాలయాలు ముక్కోటి ఏకాదశికి ముస్తాబయ్యాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగే ఉత్సవాలకు పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దారు. స్వామివారిని ఉత్తర ద్వారం నుంచి భక్తులు దర్శనం చేసుకునేందుకు ఇబ్బందులు పడకుండా అన్ని వసతులను కల్పించారు. శుక్రవారం తెల్లవారుజాము నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఉదయం 5.30 గంటల నుంచి భక్తులకు స్వామివారి దర్శనం ఉంటుందని ఆలయాల నిర్వాహకులు తెలిపారు.



నూతన ఆలయ కమిటీ సభ్యులతో కొలన్ హన్మంత్‌రెడ్డి

ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

జీడిమెట్ల, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట శ్రీలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం చేసిన ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్‌చారి, రవీందర్, రాజు, వేణుగౌడ్‌లను ఆయన శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గణేష్ పాల్గొన్నారు.

దోమల నివారణకు ఫాగింగ్ చేయాలి

పేట్‌బషీరాబాద్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను మున్సిపల్ అధికారులు విస్మరించారు. కాలనీల్లో ఇంటింటికి దోమల మందు పిచికారి చేసే కార్యక్రమం నెలల తరబడి చేయకపోవడంతో విపరీతంగా పెరిగిన దోమలతో కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. కొంపల్లి మున్సిపల్‌లోని నార్త్ ఎన్‌సీఎల్, నోబుల్ ఎన్‌క్లేవ్, విజయశాంతి ఎన్‌క్లేవ్, గార్డెన్ సొసైటీ, జయభేరి, ప్రజయ్ అపార్ట్‌మెంట్స్ ఉమామహేశ్వరకాలనీ తదితర ప్రాంతాల్లో జీహెచ్‌ఎంసీ సిబ్బంది ఫాగింగ్ చేయడంలేదు.



ఎం చికెన్ సెంటర్ వద్ద వాల్వ్ వద్ద మురుగు

తాగునీటి వాల్వ్‌ల లీకేజీలు అరికట్టాలి

కుత్బుల్లాపూర్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో తాగునీరు కలుషితమవుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిత్యం ప్రజలకు తాగునీటిని సరఫరా చేసేందుకు కాలనీల వద్ద వాల్వ్‌లను ఏర్పాటు చేశారు. ప్రధానంగా న్యూబహదూర్‌నగర్‌లోని కార్పొరేటర్ రావుల శేషగిరి ఇంటి సమీపంలోని వాల్వ్, అలాగే ఎంవీఆర్ కిచెన్‌తో పాటు రోడామేస్త్రినగర్‌లోని ఎంఎ చికెన్ సెంటర్ వద్ద గల తాగునీటి సరఫరా వాల్వ్‌ల వద్ద నీరు లీకవుతుంది.

గత మూడు నెలలుగా ఈవిధంగా జరుగుతోందని స్థానికులు తెలుపుతున్నారు. లీకైన సమయంలో మురుగంతా పగిలిన పైపుల ద్వారా లోపలికి వెళ్లే అవకాశం ఉందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. తాగునీటితో మురుగు నీరు సరఫరా అయితే అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదముందని ఆయా కాలనీల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అదే విధంగా రోడ్లపై మురుగునీరు లీకవుతూ గుంతలుగా ఏర్పడుతున్నాయని, ఆ గుంతల్లో వాహనదారులు పడి ప్రమాదాల బారిన పడే అవకాశముందని పలువురు తెలుపుతున్నారు. నీటి లీకేజీలను అరికట్టి అనారోగ్యాల బారిన పడకుండా చూడాలని జలమండలి అధికారులను ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు తవ్వారు.. మరమ్మతు మరిచారు

- గాంధీనగర్, రంగారెడ్డినగర్‌లో శిథిలమైన రహదారులు
- రాకపోకలకు ఇబ్బంది పడుతున్న స్థానికులు
- పట్టించుకోని అధికారులు

పేట్‌బషీరాబాద్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్‌లో పలు కాలనీల్లో, బస్తీల్లో రహదారుల నిర్మాణం చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. రోడ్డు తవ్వి మురుగు నీరు పైప్‌లైన్ పనులు పూర్తి చేస్తున్నారు. ఆ తర్వాత మరమ్మతులు చేయకుండా తాత్సారం చేస్తున్నారు. దీంతో పాదాచారులు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బంది పడాల్సివస్తోంది. ఈ రోడ్లపైనే రాకపోకలు సాగిస్తూ, ప్రమాదాలకు గురవుతున్నారు. మరమ్మతులు చేయాలని ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా స్పందన స్పందించడం లేదని కాలనీలవాసులు ఆరోపిస్తున్నారు. రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గాంధీనగర్ వీధి, రోడ్డు నంబరు 1, 2, 3, 4, 6 రంగారెడ్డినగర్‌లోని ప్రధాన రోడ్డుకు, ఓమ్ జెండాకు వెళ్లే రోడ్డు నం.1లో ఎక్కడ చూసినా గుంతలే దర్శనం ఇస్తున్నాయి. కొన్ని నెలలు నుంచి ఇదే పరిస్థితి నెలకొని ఉంది. సంబంధిత అధికారులు, సిబ్బంది పట్టించుకోకపోవడం విచారకరం. రోడ్లు తవ్వి, పైపులు వేసే వరకు తమ పనిలా భావిస్తున్నారు. ఆ తర్వాత గుంతలను పూడ్చి, మరమ్మతులు చేపట్టాల్సి ఉన్నా చొరవ చూపడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి, పరిశీలిస్తే సమస్య తీవ్రత తెలుస్తుందని ఆయా కాలనీల ప్రజలు అంటున్నారు. అధికారులు స్పందించి ఇప్పటికైనా రోడ్డు పనులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



గాంధీనగర్‌లో శిథిలమైన రహదారులు



రంగారెడ్డినగర్‌లో గుంతలమయంగా రోడ్డు



సమస్య పరిష్కరించలేదు

అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదు. గాంధీనగర్‌లోని రెండు మూడు వీధిలో రహదారిపై నడవలేకపోతున్నాం. రోడ్లను బాగుచేయాలని అధికారులకు వినతిపత్రాన్ని సమర్పించినా, ఇప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు.

\- మహేష్, స్థానికులు

ఫాగింగ్ చేయాలి

- కొంపల్లి మున్సిపాలిటీలో దోమల బెడద
- అనారోగ్యపాలవుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

పేట్‌బషీరాబాద్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను మున్సిపల్ అధికారులు విస్మరించారు. కాలనీల్లో ఇంటింటికి దోమల మందు పిచికారి చేసే కార్యక్రమం నెలల తరబడి చేయకపోవడంతో విపరీతంగా పెరిగిన దోమలతో కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. కొంపల్లి మున్సిపల్‌లోని నార్త్ ఎన్‌సీఎల్, నోబుల్ ఎన్‌క్లేవ్, విజయశాంతి ఎన్‌క్లేవ్, గార్డెన్ సొసైటీ, జయభేరి, ప్రజయ్ అపార్ట్‌మెంట్స్ శ్రీనివాసనగర్, బ్యాంక్ కాలనీ, ఉమామహేశ్వరకాలనీ తదితర ప్రాంతాల్లో జీహెచ్‌ఎంసీ సిబ్బంది ఫాగింగ్ చేయడంలేదు. దీనివల్ల దోమల బెడద ఎక్కువై ఇళ్ళల్లో ఉండలేకపోతున్నామని ఆ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదని ఆరోపణలు చేస్తున్నారు. దోమల వల్ల అనారోగ్యాల పాలవుతున్నామన్నారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులతో ఆసుపత్రుల పాలవుతున్నామని, ఇప్పటికైన అధికారులు స్పందించి మున్సిపల్ పరిధిలోని కాలనీల్లో ఫాగింగ్ చేయాలని కోరుతున్నారు.

దోమలను నివారించాలి

కాలనీల్లో దోమలు విపరీతంగా ఉన్నాయి. నిత్యం దోమలతో చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాటిని నివారించేందుకు మున్సిపల్ అధికారులు దోమల మందు పిచికారి చేయించాలి.

\- వినోద్‌రెడ్డి, స్థానికుడు



ఫాగింగ్ చేయాలి

దోమల నిర్మూలనకు వారానికి ఒకసారైనా ఫాగింగ్ చేయాలి. దోమల బెడదతో రాత్రివేళ కంటిపై కునుకు లేకుండా పోతుంది. రోజంతా డ్యూటీలు చేసుకుని ఇంటికి వస్తే దోమల బెడదతో అవస్థలు పడుతున్నాం. అధికారులు, సిబ్బంది సకాలంలో ఫాగింగ్ చేయాలి.



\- శ్రీనివాస్‌రెడ్డి, స్థానికుడు

చర్యలు చేపడుతున్నాం



మున్సిపల్ పరిధిలోని కాలనీల్లో దోమల నివారణకు చర్యలు తీసుకొంటున్నామని కొంపెల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీహరి తెలిపారు. దోమల నివారణకు ఫాగింగ్‌ను ఎప్పటికప్పుడు చేయిస్తున్నామన్నారు. ఎవరైనా ఫిర్యాదుచేస్తే ఆ కాలనీలో ఫాగింగ్ చేపడుతున్నామన్నారు. - శ్రీహరి, మున్సిపల్ కమిషనర్, కొంపల్లి



దుండిగల్‌లో ఆర్టీసీ బస్టాండ్ వద్ద తాళాలు వేసి ఉన్న మరుగు దొడ్డి

దుండిగల్‌లో మరుగు దొడ్లకు తాళాలు

దుండిగల్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన మరుగు దొడ్లకు ప్రజలు వాడుకునే అవకాశం లేకుండా నిత్యం తాళాలు ఉంటున్నట్లు ప్రయాణికులు చెబుతున్నా రు. గ్రామ ప్రధాన బస్టాండ్ వద్ద మూడు టాయిలెట్స్ పురుషులు, వికలాంగులు, మహిళలకోసం నిర్మించారు. నిత్యం వాటికి తాళం వేసి ఉండడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయమై మున్సిపల్ అధికారులు విచారణ జరిపి, ఓ నిర్వా హకుడిని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



డ్రైవర్లకు కరపత్రంతో అవగాహన కల్పిస్తున్న మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు

రహదారి భద్రత నియమాలు పాటించాలి

పేట్‌బషీరాబాద్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : రహదారి భద్రతా నియమాలను తప్పక డ్రైవర్లు పాటించాలని మేడ్చల్ డీటీఓ రఘునందన్‌గౌడ్ అన్నారు. గురువారం జాతీయ రహదారి భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని కొంపల్లి జాతీయ రహదారి కండ్లకొయ ఓఆర్ఆర్ వద్ద మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు సాగుల శ్రీనివాస్, శిల్ప, సహాయ వాహన తనిఖీ అధికారి త్రివేణి బాయి వాహనాల తనిఖీలు నిర్వహించి, డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భారీ, చిన్న తరహా వాహనాలను ఆపి రిఫ్లెక్టివ్ టేపులు లేని వాహనాలకు అధికారులు టేప్లను అతికించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించరాదని, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, అత్యవసర వాహనాలకు దారి ఇవ్వాలని, వేగ పరిమితికి మించకుండా వాహనాలు నడపాలని సూచించారు.



ఎన్‌సీఎల్‌లోని ముస్తాబైన వేంకటేశ్వరస్వామి ఆలయం

నేడు ఉత్తర ద్వార దర్శనం

పేట్‌బషీరాబాద్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల డివిజన్‌లోని గోదావరి హోమ్స్, నార్త్ ఎన్‌సీఎల్, రుక్మిణీ ఎస్టేట్ దేవాలయాలు ముక్కోటి ఏకాదశికి ముస్తాబయ్యాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగే ఉత్సవాలకు పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దారు. స్వామివారిని ఉత్తర ద్వారం నుంచి భక్తులు దర్శనం చేసుకునేందుకు ఇబ్బందులు పడకుండా అన్ని వసతులను కల్పించారు. శుక్రవారం తెల్లవారుజాము నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఉదయం 5.30 గంటల నుంచి భక్తులకు స్వామివారి దర్శనం ఉంటుందని ఆలయాల నిర్వాహకులు తెలిపారు.



నూతన ఆలయ కమిటీ సభ్యులతో కొలన్ హన్మంత్‌రెడ్డి

ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

జీడిమెట్ల, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట శ్రీలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం చేసిన ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్‌చారి, రవీందర్, రాజు, వేణుగౌడ్‌లను ఆయన శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గణేష్, లక్ష్మారెడ్డి, కృష్ణగౌడ్, రషీద్ పాల్గొన్నారు.

మల్లంపేట నుంచి 100 ఫీట్ రోడ్డు వేయండి

దుండిగల్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : మల్లంపేట నుంచి బాచుపల్లి వరకు 100 ఫీట్ రోడ్డును చేపట్టాలని మల్లంపేట వాసి హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట నుంచి పాత విలేజ్ మ్యాప్ ప్రకారం.. బాచుపల్లి ప్రధాన రోడ్డు వరకు మాస్టర్ ప్లాన్ ప్రకారం ఉన్న రోడ్డును పునరుద్ధరించి, మల్లంపేట్‌లో పెరుగుతున్న ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయించాలని హైడ్రా కమిషనర్‌కు గురువారం ఎంబరి ఆంజనేయులు వినతిపత్రం అందించారు.

హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు

మాస్టర్ ప్లాన్ ప్రకారం ఉన్న 100 ఫీట్ల రోడ్డులో సర్వే నంబరు 83, 54,56,41,170/4,170, అదేవిధంగా బాచుపల్లి రెవెన్యూ ప్రకారం సర్వేనెంబరు 170,170/1, 39,40,38, 37,36 ఈనెంబర్ల ప్రకారం పురాతన 100 ఫీట్ల రోడ్డులో ప్రణీత్ అంటిల్లా వారు అడ్డు గోడ కట్టారు. దీని వల్ల రోడ్డు నిర్మించే అవకాశం లేకుండా పోయింది. దీనిపై సమగ్ర విచారణ జరిపించి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ 100 ఫీట్ల రోడ్డు నిర్మిస్తే పెరిగిన జనాభాకు అనుగుణంగా ట్రాఫిక్ నియంతరణ అవుతుందని, ఇప్పటికే దీనిపై హెచ్‌ఎండీఏ అధికారులు చర్యలు తీసుకోవాలని నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్‌కు గత మాసం క్రితం లేఖ కూడా పంపారు. అయినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని, కనీసం మీరైనా దీనిపై చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్‌ను ఆంజనేయులు కోరారు.

అల్లాపూర్‌లో ఘనంగా ఉర్సు

అల్లాపూర్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్‌లోని కేజీఎన్ నగర్‌లో ఖాజా గరీబ్ నవాజ్ రహమతుల్లా అలై 813వ ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. స్థానిక నేత యూత్ వైస్ ప్రెసిడెంట్ నజీర్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి జరిగిన ఈ ఉత్సవాలకు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు, మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, ఖలీల్, కరీం, గౌస్, జమీర్, మోహి యుద్దీన్, సుంకన్న, వాజిద్, పాషా, విఠల్ రెడ్డి, శివ, నయీం పాల్గొన్నారు.

నేడు, రేపు ఉచిత వైద్యశిబిరం

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): జనవరి 10, 11వ తేదీల్లో ముత్తూట్ జార్జ్ ఫౌండేషన్, వసంత నగర్ లైబ్రరీలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాట్లు చేస్తున్నట్లు శ్రీ బెల్ సంస్థ ఏపీ, టీజీ సేల్స్ ఇన్‌చార్జ్ శ్రీనివాస్ తెలిపారు. కిడ్నీ, గుండె, లివర్, షుగర్, బీపీలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి రిపోర్టులు ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు మొబైల్ నంబర్ 7729869207ను సంప్రదించాలని కోరారు.

నామమాత్రంగా అక్రమ షెడ్డు కూల్చివేత

- నిర్వాహకుల ఒత్తిడితో వెనుదిరిగిన చైన్‌మెన్లు

దుండిగల్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ మున్సిపాలిటీ డీపోచంపల్లిలో చింత చెరువు ఎదురుగా వెలిసిన మూడు షెడ్డుల్లో ఒక షెడ్డు ముందు భాగంలో ఇటుకలను కూల్చి వేసి మున్సిపల్ సిబ్బంది చేతులు దులుపుకున్నారు. 7వ తేదీన విచ్చల విడిగా వెలుస్తున్న అక్రమ షెడ్లు అనే శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి రెండు రోజుల తర్వాత మున్సిపల్ అధికారులు స్పందించారు. వాస్తవంగా ఈ అక్రమ షెడ్ల నిర్మాణాలకు ఆదిలోనే అడ్డుకట్ట వేయాల్సిన టీపీఓ నిర్మాణం పూర్తయి, అద్దెలకు ఇచ్చే వరకు వేచిచూశారు. పత్రికల్లో కథనం ప్రచురితం కాగానే షెడ్ల నిర్మాణాన్ని తొలగించే సమయంలో టీపీఓ దగ్గర ఉండి కూల్చివేతలు చేయించాల్సి ఉంది. కానీ తమకు ఏమి తెలియదన్నట్లు ఫోన్ స్విచ్ ఆఫ్‌లో పెట్టుకున్నారు. తాత్కాలికంగా పని చేస్తున్న చైన్‌మన్లు ఎక్సకవేటర్‌తో కూల్చి వేయాలని సిబ్బందికి పురమాయించారు. సిబ్బంది కూల్చివేతలకు వెళ్లి, ఒక షెడ్డు చుట్టూ ఉన్న ప్రహరీని కొంత మేరకు కూల్చారు. అదే సమయంలో ఆ షెడ్ల నిర్మాణదారులు ఫోన్ చేసి, సిబ్బందిని బెదిరించడంతో పాటు, కూల్చివేతలు నిలిపివేయాలని కోరారు. దీంతో చైన్‌మెన్లు వెళ్లిపోయారు. కానీ కూల్చివేతల సమయంలో ప్రభుత్వ అధికారులు బాధ్యత వహిస్తూ చర్యలు చేపట్టకపోవడం, తాత్కాలిక సిబ్బంది పురమాయించడం వంటి కారణాలతో డీపోచంపల్లి చింతచెరువు ఎదురుగా విచ్చల విడిగా అక్రమ షెడ్ల నిర్మాణం కొనసాగుతూనే ఉంది.



షెడ్డు ముందు గోడను కూల్చి వేస్తున్న ఎక్సకవేటర్

సహకార బ్యాంక్ ఏర్పాటు చేయాలి

దుండిగల్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్‌లో నూతన పీఏసీఎస్ సహకారం బ్యాంక్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ దుండిగల్ గ్రామస్తులు గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టర్, డీసీఓలను కలిసి వినతి పత్రం అందజేశారు. దుండిగల్ గ్రామంలో రైతులు అధికంగా ఉన్నారు కాబట్టి ఇక్కడ నూతనంగా సహకార బ్యాంక్‌ను ఏర్పాటు చేస్తే రైతులకు సౌకర్యంగా ఉంటుందని, ఈ విషయమై తగిన నిర్ణయం తీసుకోవాలని అధికారులను కోరారు. వినతి పత్రం అందించిన వారిలో గ్రామ ముఖ్య నాయకులు మాజీ ఎంపీపీ చిన్నంగి వెంకటేశం, కౌన్సిలర్లు గోపాల్‌రెడ్డి, కృష్ణ యాదవ్, స్థానికులు శ్రీనివాస్, ఆనంద్, రవీందర్ యాదవ్, కృష్ణ, అశోక్, మహేష్, ప్రేమ్ పటేల్, శ్రీనివాస్‌గౌడ్, పాండుగౌడ్, కొంత మంది రైతులు ఉన్నారు.

న్యాయం కోసం భర్త ఇంటి ఎదుట ఆందోళన

జీడిమెట్ల, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): న్యాయం కోసం ఓ ఇల్లాలు అత్తింటి ముందు మూడు రోజులుగా ఆందోళన చేస్తోంది. డెలివరీకి ఊరెళితే డైవర్స్ నోటీసులు పంపించి తనను, తన కుమారుడిని ఇంట్లోకి రావద్దంటున్నారని, తనకు పోలీసులు న్యాయం చేయాలని తల్లిదండ్రులు, చంటిబాబుతో కలిసి భర్త ఇంటి ముందు ఆందోళనకు దిగింది. సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని లక్ష్మీనగర్‌లో ఈ ఆందోళన కొనసాగుతుంది. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన రమ్యకు నగరంలోని లక్ష్మీనగర్‌కు చెందిన భాస్కర్‌రావుకు రెండో కుమారుడు శ్రీతేజ్‌తో 2023 ఫిబ్రవరిలో వివాహం జరిగింది. రమ్య గర్భవతి కావడంతో సీమంతం చేసి పుట్టింటికి పంపించారు. ఆమెకు బాబు పుట్టాడు. భర్త, అత్త మామలు నిత్యం అనుమానించే వారని బాధితురాలు వాపోయింది. సంవత్సరం తర్వాత విడాకుల కోసం నోటీసులు పంపించారని, కాపురానికి తీసుకురాకుండా వేధిస్తున్నారని ఆరోపించింది. పెద్దల సమక్షంలో నిలదీస్తే నెలరోజుల్లో తీసుకువెళతామని చెప్పినవారు.. ఇప్పుడు ఇంటికి తాళం వేసి వెళ్లారని రమ్య తెలిపింది. న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించనని ఆమె పేర్కొంది. సూరారం పోలీసులు కేసును పర్యవేక్షిస్తున్నారు.



ఆందోళన చేస్తున్న రమ్య

పని ఒత్తిడితో బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ ఆత్మహత్య

- బాచుపల్లిలో ఘటన

నిజాంపేట్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): పని ఒత్తిడి తట్టుకోలేక ఓ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ ఆత్మహత్య చేసుకుంది. తాను ఉండే అపార్ట్‌మెంట్ పైనుంచే దూకి ప్రాణాలు తీసుకుంది. హైదరాబాద్‌లోని బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం మధ్యాహ్నం ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. బాచుపల్లి హరితవనం కాలనీలో కోటి సత్యలావణ్య (32), భర్త వీరమోహన్ నివాసముంటున్నారు. వీరిద్దరిది రెండో వివాహమే.. సంతానం లేదు. సత్య లావణ్య బాచుపల్లి రాజీవ్ గాంధీనగర్‌లోని బ్యాంకు ఆఫ్ ఇండియాలో అసిస్టెంట్ బ్యాంకు మేనేజర్‌గా ఉద్యోగం చేస్తోంది. అయితే కొంతకాలంగా బ్యాంకులో పని ఒత్తిడి పెరగడం.. ఇటు ఇంట్లో పని చేసుకోవడం, పిల్లలు లేకపోవడంతో మనోవేదనకు గురైంది. ఈ నేపథ్యంలోనే జీవితంపై విరక్తి చెంది అపార్ట్‌మెంట్ పైనుంచి కిందకు దూకింది. దీంతో తలకు బలమైన గాయాలు కావడంతో ప్రాణాలు కోల్పోయింది. మృతురాలి మేనమామ ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



మృతురాలు సత్య లావణ్య

జీడిమెట్లలో యువకుడి దారుణ హత్య

- ఉరేసి చంపిన హంతకులు
- వివాహేతర సంబంధమే కారణమని భావిస్తున్న పోలీసులు
- ఆ కోణంలో దర్యాప్తు

జీడిమెట్ల, జనవరి9 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడ ప్రాంతంలోని అయోధ్యనగర్ లో ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. గుర్తుతెలియని హంతకులు ఆ యువకుడి కాళ్లు, చేతులు కట్టివేసి, నోట్లో గుడ్డలు కుక్కి, తాడుతో ఉరేసి హత్యచేశాడు. ఆ తర్వాత ఇంటి తలుపులు దగ్గరగా వేసి లోపల గడియపెట్టి దుండగులు పారిపోయారు. ఎంతకీ బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన స్థానికులు ఇంటి తలుపులు పగలగొట్టి చూడగా యువకుడు మృతి చెంది ఉన్నాడు. పాతకక్షలు, లేదా వివాహేతర సంబంధం నేపథ్యంలో యువకుడిని హత్యచేసి ఉంటారని జీడిమెట్ల పోలీసులు భావిస్తూ ఆ కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల వివరాల ప్రకారం... కడప జిల్లా, తొండూరు మండలం, గోటూరు గ్రామానికి చెందిన లింగాల మనోహర్‌రెడ్డి కుమారుడు లింగాల శివకుమార్‌రెడ్డి (26) గత నాలుసెలల క్రితం నగరానికి వచ్చి జీడిమెట్ల ప్రాంతంలోని అయోధ్యనగర్‌లో అద్దె ఇంట్లో నివాసముంటున్నాడు. ఓలాలో బైక్ రైడర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. 8వ తేదీ రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అతడిని ఒక పథకం ప్రకారం కాళ్లు చేతులు కట్టేసి, నోట్లో గుడ్డలు కుక్కి ఉరేసి హత్యచేసి పారిపోయారు. స్థానికుల ఫిర్యాదు మేరకు పోలీసులు గురువారం సంఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ సేకరించారు. మృత దేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీ సులు కేసు నమోదు చేసుకుని హత్యకు గల కారణాల కోసం దర్యాప్తు చేస్తున్నారు.



హత్యకు గురైన శివకుమార్‌రెడ్డి

అడ్డంగా విద్యుత్ స్తంభాలు.. పొంచి ఉన్న ప్రమాదాలు

కుత్బుల్లాపూర్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు రోడ్డుకు మధ్యలో ఉన్నాయి. చింతల్ డివిజన్ పరిధిలోని న్యూలాల్ బహదూర్‌నగర్, రోడామేస్త్రినగర్ తదితర ప్రాంతాల్లో ఈ సమస్య ఉంది. రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డును వెడల్పు చేయించిన అధికారులు విద్యుత్ స్తంభాలను తొలగించి రోడ్డు పక్కన వేయలేదు. బాలయ్య హోటల్ మూల మలుపు వద్ద రెండు స్తంభాలు మూడు ఫీట్ల వరకు రోడ్డు లోపలికి ఉన్నాయి.

అదేవిధంగా న్యూలాల్ బహదూర్‌నగర్ సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్‌తో సహా స్తంభాలు కూడా రోడ్డుపై ఉన్నాయి. ఇదే కాలనీ బీసీఆర్ నిలయం ఎదురుగా సైతం రెండు స్తంభాల పరిస్థితి ఇంతే. ఈ రోడ్డు షాపూర్‌నగర్ నుంచి గాజులరామారం, మహదేవపురం, ఎల్లమ్మబండ మీదుగా కూకట్‌పల్లి హౌజింగ్ బోర్డుకు వెళ్లేందుకు వాహనదారులకు ఉపయోగపడుతుంది. ప్రతి రోజు వేల సంఖ్యలో ద్విచక్రవాహనాలు, వందల సంఖ్యలో విద్యాసంస్థల బస్సులు, ఆర్టీసీ, ట్రావెల్స్ బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. అలాగే జీడిమెట్ల పారిశ్రామికవాడ నుంచి షాపూర్‌నగర్ మీదుగా కూకట్‌పల్లి వైపు భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి.

అసలే ఇరుకుగా ఉన్న ఈ రోడ్డుకు విద్యుత్ స్తంభాలు అడ్డుగా ఉండటంతో వాహనదారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. గతంలో మహదూవపురం సమీపంలో ఓ కారు వేగంగా దూసుకువచ్చి ఓ స్తంభాన్ని ఢీకొట్టడంతో పాటు ఒక యువకుడిని ఢీకొనడంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆటోలు ఇష్టానుసారంగా వెళ్లడం వల్ల ద్విచక్ర వాహనదారులు స్తంభాలను ఢీకొని ప్రమాదాలకు గురయ్యే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి పక్కకు వేయించాలని వాహనదారులు కోరుతున్నారు.



ఎన్‌ఎల్‌బీనగర్ నుంచి రోడామేస్త్రినగర్ వెళ్లే రోడ్డు బీసీఆర్ నిలయం వద్ద రోడ్డుపై ఉన్న స్తంభం



బాలయ్య హోటల్ వద్ద రోడ్డుపై ఉన్న స్తంభం

ఆదర్శ నియోజకవర్గంగా శేరిలింగంపల్లి

● రూ. 3కోట్లతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, గచ్చిబౌలి, జనవరి 9(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్ మియాపూర్ గ్రామం, హెచ్ఎంటీ స్వర్ణపురికాలనీ, కృషినగర్ కాలనీలో రూ. 112లక్షలు, గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్లలో రూ. 43 లక్షలతో, కొండాపూర్ డివిజన్ గోల్డెన్ తులిప్, దర్గాలోని సాయినగర్‌కాలనీలో రూ. 50లక్షలతో చేపట్టబోయే సీసీరోడ్డు పనులకు కార్పొరేటర్లతో కలిసి గురువారం ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం, శేరిలింగంపల్లి నియోజకవర్గం, కాలనీల అభివృద్ధే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం సీసీరోడ్డు పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే పనులు ప్రారంభించి నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి అగ్రగామిగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తామని, ఎటువంటి ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని పలు కాలనీల్లో డ్రైనేజీ, సీసీరోడ్లు వేశామని, పెండింగ్ పనులు పూర్తిచేయడంతో పాటు అవసరమైన చోట నూతన రోడ్లు నిర్మించడం జరుగుతుందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎక్కడ ఏ సమస్య ఉన్న తన దృష్టికి వచ్చిన వెంటనే పరిశీలించి పరిష్కరిస్తామని, ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, హమీద్ పటేల్, గంగాధర్‌రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.


మియాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్


కొండాపూర్ గోల్డెన్ తులిప్ కాలనీలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ హమీద్‌పటేల్

మంజూరైన అభివృద్ధి పనుల వివరాలు..

మియాపూర్‌లోని హనుమాన్ ఆలయం నుంచి బీఎస్ఎన్ఎల్ కల్వర్టు వరకు రూ. 17లక్షలతో సీసీ రోడ్డు, హెచ్ఎంటీ స్వర్ణపురి ప్రధాన రహదారి కమాన్ నుంచి అబ్దుల్‌కలాం విగ్రహం వరకు రూ.75లక్షలతో సీసీరోడ్డు, కృషినగర్ కాలనీలో రూ. 20 లక్షల అంచన వ్యయంతో సీసీరోడ్డు.

● శేరిలింగంపల్లి నల్లగండ్ల హుడాకాలనీలో రూ. 43 లక్షలతో సీసీరోడ్డు

● కొండాపూర్ గోల్డెన్‌తులిప్ కాలనీలో రూ. 22 లక్షలు, దర్గాలోని సాయినగర్‌కాలనీలో రూ. 28 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనులు చేయనున్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



కార్యక్రమంలో ఎమ్మెల్యేలు యాదయ్య, గాంధీ, మాజీ ఎంపీ అజారుద్దీన్

మియాపూర్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): చందానగర్ పీజేఆర్ స్టేడియంలో సెయింట్ ఇసాక్ అడ్వెంట్ హైస్కూల్‌లో రూబీ జూబ్లీ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, మాజీ ఎంపీ మహమ్మద్ అజారుద్దీన్‌తో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థులకు టగ్‌ఆఫ్ వార్, త్రోబాల్, ఖో-ఖో, క్రికెట్, రన్నింగ్ వంటి పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. క్రీడలతో శారీరక శ్రమతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. పిల్లలు చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని అప్పుడే భావి పౌరులుగా దేశానికి సేవలు అందిస్తారన్నారు. కార్యక్రమంలో నాయకులు రఘునాథ్‌రెడ్డి, గణేష్‌ముదిరాజ్, శ్రీనివాస్‌యాదవ్, ప్రసాద్, అక్బర్‌ఖాన్, నరేందర్ బల్లా, ఇసాక్ లజర్స్, ప్రిన్సిపాల్ కమర్ జాన్ ఇసాక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీని బలోపేతం చేయాలి


నూతన డివిజన్ల అధ్యక్షులతో నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్

గచ్చిబౌలి, జనవరి 9(ఆంధ్రజ్యోతి): రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీని బలపర్చి కలిసికట్టుగా పనిచేసి పార్టీని గెలిపించుకోవాలని, ప్రతి నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేయాలని ఆ పార్టీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ అన్నారు. ఆపార్టీ డివిజన్ల అధ్యక్షులను నియమించి, బాధ్యతలు చేపట్టిన అధ్యక్షులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఏ ఎన్నికలు వచ్చినా పార్టీ గెలుపు కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, పార్టీని మరింత బలోపేతం చేయాలని దిశా నిర్దేశం చేశారు. పార్టీ అధిష్టానం ఏ కార్యక్రమాలు ఇచ్చిన వాటిని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. కష్టపడి పనిచేసే వారికి పార్టీలో మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. గురువారం నుంచే మీరంతా డివిజన్లలో బస్తీల వారీగి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకొని వారికి అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి పనిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు లింగంపల్లి, హఫీజ్‌పేట, చందానగర్, గచ్చిబౌలి, ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్ అధ్యక్షులుగా ఆకుల లక్ష్మణ్, జితేందర్, రమేష్, డాక్టర్ వంశీరెడ్డి, బాలుయాదవ్, కిషోర్ ముదిరాజ్, శివసింగ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పరిశీలన


సీసీరోడ్డును పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఉషముళ్ళపూడి ప్రధాన రహదారిలో గోవింద్ హోటల్ చౌరస్తా నుంచి ఎల్లమ్మచెరువు వరకు నిర్మించిన సీసీ రోడ్డును కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పరిశీలించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... వరదనీటి పైపులైను, సీసీరోడ్డు పనులు పూర్తయ్యాయని, సీసీరోడ్డును ప్రజలకు వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో సీహెచ్ భాస్కర్, యాదగిరి, సంగమేష్, అగ్రవాసు, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, కాంట్రాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఐటీసీ కోహినూర్‌లో రివర్స్ ఏజింగ్, రీరైటింగ్ ది రూల్స్ ఆఫ్ హెల్


కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ బ్రూస్ మర్ఫీ, జయేష్ రంజన్

రాయదుర్గం, జనవరి 9(ఆంధ్రజ్యోతి): 1000 సంవత్సరాల జీవించిన మొదటి వ్యక్తి ఇప్పటికే పుట్టాడని డాక్టర్ బ్రూస్ మర్ఫీ అన్నారు. గచ్చిబౌలిలోని ఐటీసీ కోహినూర్‌లో రోటరీక్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్(ఆర్‌సీఎల్‌డీ) ఆరోగ్యం, రివర్స్ ఏజింగ్, రీరైటింగ్ ది రూల్స్ ఆఫ్ హెల్త్ పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్కాన్సాస్ హార్ట్ హాస్పటల్ సీఈఓ డాక్టర్ బ్రూస్ మర్ఫీ, ఏఐ ఆధారిత ఆరోగ్యం, వెల్నెస్ సొల్యూషన్స్‌లో నిపుణులు, ఏఐ వ్యవస్థాపకుడు, సీఈఓ ఉదయ్ అక్కరాజు, పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ సెక్రటరీ జయేష్‌రంజన్ పాల్గొన్నారు. డాక్టర్ బ్రూస్ మర్ఫీ మాట్లాడుతూ... ఈ ఈవెంట్‌లో సైన్స్, ఇన్నోవేషన్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఏకీకరణ ద్వారా వృద్ధాప్యాన్ని తిప్పికొట్టడం, ఆరోగ్యకరమైన, సుదీర్ఘ జీవితాలను ప్రోత్సహించడంలో ఉత్తేజకరమైన పురోగతిపై దృష్టి సారించిందని తెలిపారు. 1000 సంవత్సరాలు జీవించిన మొదటి వ్యక్తి ఇప్పటికే జన్మించాడని, వృద్ధాప్యాన్ని అనివార్యత కంటే శాస్త్రీయ సవాలుగా పరిగణించే యుగంలో ఉన్నామన్నారు. జన్యు ఇంజనీరింగ్‌లో పురోగతి, వృద్ధాప్యంపై అవగాహనలను, అనుభవాలను పూర్తిగా మార్చగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు, పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

మల్లంపేట నుంచి 100 ఫీట్ రోడ్డును చేపట్టండి

● హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు

దుండిగల్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): మల్లంపేట నుంచి బాచుపల్లి వరకు 100ఫీట్ రోడ్డును చేపట్టాలని మల్లంపేట వాసి హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట నుంచి పాత విలేజ్ మ్యాప్ ప్రకారం.. బాచుపల్లి ప్రధాన రోడ్డు వరకు మాస్టర్ ప్లాన్ ప్రకారం ఉన్న రోడ్డును పునరుద్ధరించి, మల్లంపేట్‌లో పెరుగుతున్న ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయించాలని హైడ్రా కమిషనర్‌కు గురువారం ఎంబరి ఆంజనేయులు వినతిపత్రం అందించారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం ఉన్న 100 ఫీట్ల రోడ్డులో సర్వేనెంబరు 83, 54,56,41,170/4,170, అదేవిధంగా బాచుపల్లి రెవెన్యూ ప్రకారం సర్వేనెంబరు 170,170/1, 39,40,38, 37,36 ఈనెంబర్ల ప్రకారం పురాతన 100 ఫీట్ల రోడ్డులో ప్రణీత్ అంటిల్లా వారు అడ్డు గోడ కట్టారు. దీనివల్ల రోడ్డు నిర్మించే అవకాశం లేకుండా పోయింది. దీనిపై సమగ్ర విచారణ జరిపించి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ 100ఫీట్ల రోడ్డు నిర్మిస్తే పెరిగిన జనాభాకు అనుగుణంగా ట్రాఫిక్ నియంత్రణ అవుతుందని, ఇప్పటికే దీనిపై హెచ్ఎండీఏ అధికారులు చర్యలు తీసుకోవాలని నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్‌కు గత మాసం క్రితం లేఖ కూడా పంపారు. అయినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని, కనీసం మీరైనా దీనిపై చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్‌ను ఆంజనేయులు కోరారు.

ఆరోగ్య కేంద్రంలో సమస్యల పరిష్కారానికి కృషి

గచ్చిబౌలి, జనవరి 9(ఆంధ్రజ్యోతి): లింగంపల్లి ఆరోగ్యకేంద్రంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి రంగారెడ్డి జిల్లా డీఎంఅండ్ హెచ్‌వో వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో రెగ్యులర్ డాక్టర్ బదిలీపై వెళ్లడంతో డిప్యూటేషన్‌పై డాక్టర్ అన్నపూర్ణ వచ్చారు. ఆమె శంకర్‌పల్లి, లింగంపల్లి రెండు కేంద్రాలకు వైద్యురాలిగా పనిచేయడంతో 9 నెలలుగా లింగంపల్లి ఆరోగ్య కేంద్రంలో వైద్యసేవలు కొరవడినట్టు ఆరోపణలు వస్తున్నాయని తెలుసుకొని ఆయన డీఎంఅండ్‌హెచ్ఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వచ్చిన సమయంలో అన్నపూర్ణ విధుల్లోనే ఉన్నారు. రికార్డులను పరిశీలించిన డీఎంఅండ్ హెచ్‌వో అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్సులు లేక ఇబ్బందులు పడుతున్నామని, గతంలో ఐదుగురు ఉండేవారని, ప్రస్తుతం ఒక్కరే ఉన్నారని సిబ్బంది ఆయన దృష్టికి తీసుకొచ్చారు. త్వరలోనే ఇక్కడికి కొత్త స్టాఫ్ నర్సులను నియమిస్తామని, అప్పటి వరకు ఇద్దరిని స్టాఫ్‌నర్సులను డిప్యూటేషన్‌పై పంపిస్తామని తెలిపారు. తాగు, వాడుక నీటికి ఇబ్బంది ఉందని, సమావేశాలకు హాల్ లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. కొత్తబోరు వేయిస్తామని, కొత్త సమావేశం మందిరం ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జి డాక్టర్ స్థానంలో రెగ్యులర్ డాక్టర్ ఉమాదీపిక విధుల్లో చేరారు. ఆమె అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తారని డీఎంఅండ్‌హెచ్‌ఓ తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ స్వామి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న డీఎంఅండ్ హెచ్‌వో వెంకటేశ్వరరావు

ముగ్గుల పోటీలు



ముగ్గులు వేస్తున్న మహిళలు

మియాపూర్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): ఫ్రెండ్స్‌వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గురువారం చందానగర్ భిక్షపతి ఎన్‌క్లేవ్, మియాపూర్ ఎఫ్‌సీఐ కాలనీలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని ముగ్గు లు వేశారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారితో పాటు మరో ఐదుగురికి కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షుడు మాజీ కార్పొరేటర్ సాయిబాబా. ఫ్రెండ్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ రామస్వామియాదవ్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు ముగ్గుల విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో స్థానికులు మెర్సీ, శోభ, చంద్రకళ, వరలక్ష్మి, అనూషతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

పార్కు స్థలాన్ని కాపాడండి

గచ్చిబౌలి, జనవరి 9(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని కొండాపూర్ డివిజన్ అంజయ్యనగర్ సర్వేనెంబర్లు 134, 135,136 ఎకరం 20గుంటల భూమి పార్కు స్థలాన్ని కొందరు నకిలీ పట్టాలు సృష్టించి అడ్డదారిలో కబ్జాలకు పాల్పడుతున్నారని రక్షించాలని జనం కోసం స్వచ్ఛంద సంస్థ ఛైర్మన్ కసిరెడ్డి భాస్కరరెడ్డి రాజేందర్‌నగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. స్థానిక నాయకుల ప్రోద్బలంతో, అధికారుల అండదండలతో కోట్లు విలువ చేసే పార్కు స్థలం కబ్జా అవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికైన ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పార్కు స్థలాన్ని కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.


రాజేందర్‌నగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న జనం కోసం స్వచ్ఛంద సంస్థ ఛైర్మన్ భాస్కరరెడ్డి

ట్రాఫిక్ రూల్స్ పాటించాలి.. ప్రమాదాలు నివారించాలి

● అదనపు డీసీపీ వీరన్న

బాలానగర్, జనవరి, 9(ఆంధ్రజ్యోతి): కారుడ్రైవర్లు, బస్‌డ్రైవర్లు ఎవరైనాసరే ట్రాఫిక్ నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని అప్పుడే ప్రమాదాల నివారణ సాధ్యమని అదనపు డీసీపీ వీరన్న అన్నారు. గురువారం కూకట్‌పల్లి బస్‌డిపోలో రోడ్డు భద్రతా వారోత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... డ్రైవర్లు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. అతివేగం ఎంతో ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలబారిన పడితే వారి జీవితాలు నరకప్రాయంగా మారుతాయని అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే ఏకాగ్రతతో డ్రైవింగ్‌చేసి కుటుంబాలను కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ హరి, సీఐ శ్రీలత, ఎమ్ఎఫ్ రాజేశ్వరి, డిపో సిబ్బంది పాల్గొన్నారు.


కూకట్‌పల్లి బస్‌డిపోలో నిర్వహించిన భద్రతావారోత్సవాల్లో పాల్గొన్న అదనపు డీసీపీ వీరన్న, ట్రాఫిక్ సీఐ ముత్తుయాదవ్, ఆర్ఎం. కవిత రూపాల

జీడిమెట్లలో యువకుడి దారుణ హత్య

● ఉరేసి చంపిన హంతకులు
● వివాహేతర సంబంధమే కారణమని భావిస్తున్న పోలీసులు
● ఆ కోణంలో దర్యాప్తు

జీడిమెట్ల, జనవరి 9(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడ ప్రాంతంలోని అయోధ్యనగర్‌లో ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. గుర్తుతెలియని హంతకులు ఆ యువకుడి కాళ్లు, చేతులు కట్టివేసి, నోట్లో గుడ్డలు కుక్కి, తాడుతో ఉరేసి హత్యచేశాడు. ఆ తర్వాత ఇంటితలుపులు దగ్గరగా వేసి లోపల గడియపెట్టి దుండగులు పారిపోయారు. ఎంతకీ బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన స్థానికులు ఇంటి తలుపులు పగలగొట్టి చూడగా యువకుడు మృతి చెంది ఉన్నాడు. పాతకక్షలు, లేదా వివాహేతర సంబంధం నేపథ్యంలో యువకుడిని హత్యచేసి ఉంటారని జీడిమెట్ల పోలీసులు భావిస్తూ ఆ కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల వివరాల ప్రకారం... కడప జిల్లా, తొండూరు మండలం, గోటూరు గ్రామానికి చెందిన లింగాల మనోహర్‌రెడ్డి కుమారుడు లింగాల శివకుమార్‌రెడ్డి (26) గత నాలునెలల క్రితం నగరానికి వచ్చి జీడిమెట్ల ప్రాంతంలోని అయోధ్యనగర్‌లో అద్దెఇంట్లో నివాసముంటున్నాడు. ఓలాలో బైక్ రైడర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. 8వతేదీ రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అతడిని ఒక పథకం ప్రకారం కాళ్లు చేతులు కట్టేసి, నోట్లో గుడ్డలు కుక్కి ఉరేసి హత్యచేసి పారిపోయారు. స్థానికుల ఫిర్యాదు మేరకు పోలీసులు గురువారం సంఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ సేకరించారు. మృత దేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీ సులు కేసు నమోదు చేసుకుని హత్యకు గల కారణాల కోసం దర్యాప్తు చేస్తున్నారు.


హత్యకు గురైన శివకుమార్‌రెడ్డి

పని ఒత్తిడితో బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ ఆత్మహత్య

● బాచుపల్లిలో ఘటన

నిజాంపేట్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): పని ఒత్తిడి తట్టుకోలేక ఓ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ ఆత్మహత్య చేసుకుంది. తాను ఉండే అపార్ట్‌మెంట్ పైనుంచే దూకి ప్రాణాలు తీసుకుంది. హైదరాబాద్‌లోని బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం మధ్యాహ్నం ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. బాచుపల్లి హరితవనం కాలనీలో కోటి సత్యలావణ్య(32), భర్త వీరమోహన్ నివాసముంటున్నారు. వీరిద్దరిది రెండో వివాహమే.. సంతానం లేదు. సత్య లావణ్య బాచుపల్లి రాజీవ్‌గాంధీనగర్‌లోని బ్యాంకు ఆఫ్ ఇండియాలో అసిస్టెంట్ బ్యాంకు మేనేజర్‌గా ఉద్యోగం చేస్తోంది. అయితే కొంతకాలంగా బ్యాంకులో పని ఒత్తిడి పెరగడం.. ఇటు ఇంట్లో పనిచేసుకోవడం, పిల్లలు లేకపోవడంతో మనోవేదనకు గురైంది. ఈ నేపథ్యంలోనే జీవితంపై విరక్తి చెంది అపార్ట్‌మెంట్ పైనుంచి కిందకు దూకింది. దీంతో తలకు బలమైన గాయాలు కావడంతో ప్రాణాలు కోల్పోయింది. మృతురాలి మేనమామ ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


మృతురాలు సత్య లావణ్య

‘తెలంగాణ కీర్తిని చాటిన ఘనత కేటీఆర్‌దే’

హైదర్‌నగర్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నందినగర్ నివాసం నుంచి ఏసీబీ కార్యాలయానికి బయలుదేరే సమయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ రంగారావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేటీఆర్ ఉద్యమంలో ముందుండి కొట్లాడి ప్రత్యేక రాష్ట్రం సాధించిన తర్వాత తెలంగాణ కీర్తిని ప్రపంచ దేశాల్లో చాటిచెప్పారన్నారు. అలాంటి నాయకుడిపై రాజకీయ కక్షతో కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పెట్టిందని. కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు.

నేడు ముక్కోటి ఏకాదశి పూజలు

రాయదుర్గం, జనవరి 9(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి టెలికాంనగర్‌లోని సాయిదత్త గణపతి ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 6 గంటలకు భక్తులు షిరిడీ సాయిబాబాను ఉత్తర ద్వార దర్శనం చేసుకోవచ్చన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, జనవరి 9(ఆంధ్రజ్యోతి): ఎస్కి విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఎస్కి కాలేజ్, జయభేరిపైన్‌వ్యాలీ, ఐటీ టవర్స్, కమిషనర్ కార్యాలయం ప్రాంతంలో విద్యుత్ ఉండదన్నారు. మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5గంటల వరకు మధురానగర్, రాయదుర్గం పోలీస్‌స్టేషన్, యూనియన్ బ్యాంక్, ఖాజాగూడ, రోడామిస్త్రి కళాశాల ప్రాంతంలో విద్యుత్ ఉండదని తెలిపారు.

● కేపీహెచ్‌బీకాలనీ: టీజీఎస్‌పీడీసీఎల్ బాలాజీనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు కోసం శుక్రవారం పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ భీమాలింగప్ప తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆంజనేయనగర్, జనతానగర్, జ్యోతి మిల్క్, కేరీ ఉడ్ స్కూల్, జీహెచ్ఎంసీ ఆఫీస్, అయ్యప్ప స్వామి ఆలయం, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కైత్లాపూర్ ఫ్లై ఓవర్, సర్దార్‌నగర్, రాజీవ్‌గాంధీనగర్ ప్రాంతాల్లో కరెంట్ ఉండదని పేర్కొన్నారు.

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మియాపూర్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): మాదాపూర్ డివిజన్‌లో శుక్రవారం రూ. 4 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్ శంకుస్థాపన చేయనున్నారు. గోకుల్‌ప్లాట్స్, ఇజ్జత్‌గర్ వికర్‌సెక్షన్, సాయినగర్, కాకతీయహిల్స్, నవభారత్‌నగర్, ఆదిత్యనగర్, మాతృశ్రీనగర్ కాలనీల్లో సీసీరోడ్లు, బాక్సుకల్వర్టు పనులకు శంకుస్థాపనలు చేస్తారు.

ఉర్దూ భారతీయ భాష : ప్రొఫెసర్ తారిక్ మన్సూర్

హైదరాబాద్ సిటీ, జనవరి 9(ఆంధ్రజ్యోతి): ఉర్దూ పూర్తిగా భారతీయ భాష అని, దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఉర్దూ వాడుకలో ఉందని అలీఘర్ వర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ తారిఖ్ మన్సూర్ అన్నారు. మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ 28వ ఫౌండేషన్ డే వేడుకల్లో భాగంగా గురువారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఇండో ఆర్యన్ భాష ఉర్దూ పుట్టినిల్లు భారత్ అని చాలా మందికి తెలియదని, ఎంతో మాధుర్యమున్న ఉర్దూ ఒక వర్గపు భాషగా మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటీష్ వారు రాకముందు దేశంలో అన్ని ప్రాంతాల్లో ఉర్దూ భాషను వినియోగించేవారని గుర్తుచేశారు. మౌలానా యూనివర్సిటీ ఉర్దూభాష అభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రశంసించారు. మనూ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అల్లాపూర్‌లో ఘనంగా ఉర్సు

అల్లాపూర్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్‌లోని కేజీఎస్ నగర్‌లో ఖాజా గరీబ్ నవాజ్ రహమతుల్లా అలై 813వ ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. స్థానిక నేత యూత్ వైస్ ప్రెసిడెంట్ నజీర్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి జరిగిన ఈ ఉత్సవాలకు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు, మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, ఖలీల్, కరీం, గౌస్, జమీర్, మోహియుద్దీన్, సుంకన్న, వాజిద్, పాషా, విఠల్ రెడ్డి, శివ, నయీం పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 9(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్ లో ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.13, వంకాయ రూ.23, బెండకాయ రూ.50, పచ్చిమిర్చి రూ.40, బజ్జీమిర్చి రూ.30, కాకరకాయ రూ.45, బీరకాయ రూ.50, క్యాబేజీ రూ.13, బీన్స్ రూ.45, క్యారెట్ రూ.33, గోబిపువ్వు రూ.25, దొండకాయ రూ.48, చిక్కుడు కాయ రూ.50, గోరు చిక్కుడు రూ.35, బీట్‌రూట్ రూ.35, క్యాప్సికం రూ.37, ఆలుగడ్డ రూ.26, కీర రూ.35, దోసకాయ రూ.21, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.23, కంద రూ.60, ఉల్లిపొరక రూ.37, ఉల్లిగడ్డ రూ.44, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.37, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.35, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.10-12, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.200, అల్లం రూ.100, వెల్లుల్లి రూ.360, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.45, కరివేపాకు రూ.100, పర్వల్ రూ.55, పల్లికాయ రూ.60, లోబా రూ.25, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

సహకార బ్యాంక్‌ను ఏర్పాటు చేయాలి

దుండిగల్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): దుండిగల్‌లో నూతన పీఏసీఎస్ సహకార బ్యాంక్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ దుండిగల్ గ్రామస్తులు గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టర్, డీసీఓలను కలిసి వినతి పత్రం అందజేశారు. దుండిగల్ గ్రామంలో రైతులు అధికంగా ఉన్నారు కాబట్టి ఇక్కడ నూతనంగా సహకార బ్యాంక్‌ను ఏర్పాటు చేస్తే రైతులకు సౌకర్యంగా ఉంటుందని, ఈ విషయమై తగిన నిర్ణయం తీసుకోవాలని అధికారులను కోరారు. వినతి పత్రం అందించిన వారిలో గ్రామ ముఖ్య నాయకులు మాజీ ఎంపీపీ వెంకటేశం, కౌన్సిలర్లు గోపాల్‌రెడ్డి, కృష్ణ యాదవ్, స్థానికులు శ్రీనివాస్, ఆనంద్, రవీందర్ యాదవ్, కృష్ణ, అశోక్, మహేష్, ప్రేమ్ పటేల్, శ్రీనివాస్‌గౌడ్, పాండుగౌడ్, కొంత మంది రైతులు ఉన్నారు.


కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దుండిగల్ వాసులు